# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 192 మంగళవారం 20 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5





## విద్యార్థులతో మోదీ రాఖీ వేడుకలు

ఢిల్లీ, (ఆగష్టు 19) : దేశవ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదిస్తున్నారు. ప్రధాని మోదీ సైతం వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఇవాళ ఉదయాన్నే ఢిల్లీలోని ఓ పాఠశాలకు వెళ్లిన మోదీ విద్యార్థులతో ముచ్చటించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అనంతరం చిన్నారులంతా ఒక్కొక్కరుగా వచ్చి మోదీ చేతికి రాఖీలు కట్టారు. సందర్భానుసారం విభిన్న వేశధారణతో ఆకట్టుకునే మోదీ రాకీ పండగకు కూడా తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోదీ ధరించిన దుస్తులు నెటిజన్లను అమితంగా ఆకట్టుకున్నాయి. ఆయన ఇవాళ తెల్లటి కుర్తా, లేత ఆకుపచ్చ జాకెట్ ధరించి ఉన్నారు.

**చెల్లికి శుభాకాంక్షలు తెలిపిన రాహుల్..**

లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తన సోదరి ప్రియాంక గాంధీకి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఓపోస్ట్ చేశారు. "సోదర సోదరీమణుల మధ్య విడదీయరాని ప్రేమ, అనురాగాలను తెలియజేసే పండుగ రక్షాబంధన్. దేశ ప్రజలకు రాకీ పండుగ శుభాకాంక్షలు. రక్షా బంధన్ ఎల్లప్పుడూ మీ పవిత్ర బంధాన్ని దృఢంగా ఉంచాలనికోరుకుంటున్నా"అనిరాహుల్‌ఎక్స్‌ఖాతాలో పేర్కొన్నారు.

# బాలికకు అండగా

## నిలిచిన సీఎం రేవంత్



హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు : ఆ చిన్నారి కష్టం పగవాడికి కూడా రాకూడదు. అప్పటి వరకు తల్లిచాటు బిడ్డగా ఎదిగిన ఆ చిన్నారికి ఒక్కసారిగా లోకం చీకటిగా మారిపోయింది. ఉన్న ఒక్క బంధం కూడా తెగిపోవడంతో ఒంటరిగా మిగిలిపోయింది 11 ఏళ్ల బాలిక. కన్న తల్లి చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బాలికకు స్వయంగా ముఖ్యమంత్రి

2లో



## హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో సోమవారం మధ్యాహ్నం నుంచి ఎడతెరపి లేకుండా కుండ పోతగా వర్షం కురుస్తోంది. దీంతో పలు ప్రాంతాలు జలమయమైనాయి. ఈ వర్షం కారణంగా.. ఆ యా ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఒక్కసారిగా వర్షం ప్రారంభం కావడంతో..

మిగతా 2లో

## రుణమాఫీ కాలేదంటే.. అరెస్ట్ చేస్తారా

- కడుపు మండి ఆందోళన చేస్తే అరెస్ట్‌లా
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్టులు చేస్తారా అని ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాపాలన అని ప్రచారం చేసుకుంటూ అప్రజాస్వామిక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించడం సిగ్గు చేటని విమర్శించారు. రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియచేస్తున్న రైతులను అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసు యాక్ట్ పేరు చెప్పి, జిల్లాలో నిరసన లు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమేనని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలియ చేస్తున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని, అరెస్టులు చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారని చెప్పారు. ఏం చేయాలో తెలియక చివరకు రోడెక్కి ఆందోళన చేస్తున్నారని తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తున్నదని వెల్లడించారు. ప్రభుత్వం రైతుల

మిగతా 2లో...

## ప్రతి అన్నకు, తమ్ముడికి రాఖీ శుభాకాంక్షలు



అమరావతి, (ఆగష్టు 19) : రాఖీ పండుగను పురస్కరించుకుని సోదరులకు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. "నా జీవితంలో, రాజకీయ ప్రస్థానంలో అడుగడుగునా అండగా ఉంటూ .. రక్త సంబంధం లేకపోయినా.. వైఎస్సార్ అనే బంధంతో నాకు తోబుట్టువుల్లాగ నిలబడి, అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకుంటూ... రక్షణగా నిలబడ్డ ప్రతి అన్నకు, ప్రతి తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు" అని తెలిపారు. వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రక్షాబంధనం అని అన్నారు. "దేవుడు మిమ్మల్ని చల్లగా చూడాలని నా ప్రార్థన" అంటూ వైఎస్ షర్మిల పేర్కొన్నారు. అలాగే రాఖీ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని ఆడపడుచులకు ముఖ్యమంత్రి చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.

2లో




## మంత్రి సీతక్కకు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :తెలంగాణలో కాంగ్రెస్.. బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తూనే ఉంది. మొన్నటి వరకూ రుణమాఫీ, ఇప్పుడేమో మహిళల అఘాయిత్యాలపై ఇలా రోజుకో టాపిక్‌పై నేతలు మాటల తూటాలు పేల్చుకుంటూనే ఉన్నారు. తాజాగా.. మంత్రి సీతక్కకు మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సీతక్కకు ఎనిమిది నెలల తర్వాత అయినా మహిళలపై అఘాయి త్యాలు గుర్తుకు రావడం మంచిదని సెటైరికల్‌గా మాట్లాడారు. మహిళలపై అఘాయిత్యాలు జరిగితే ప్రభుత్వం, మహిళా కమీషన్ వెంటనే స్పందించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు దున్నపోతు మీద వాన పడినట్లుగా ఉందని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

మిగతా 2లో...


## రైతు రుణమాఫీ కాని వారందరికీ త్వరలోనే చేస్తాం

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతు రుణమాఫీ చేసినట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన రుణమాఫీ దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదని మంత్రి పేర్కొన్నారు. రైతులను ఏనాడూ పట్టించుకోని బీఆర్ఎస్, బీజేపీ నేతలు పథకం అమలుపై తప్పుడు ప్రచారాలు చేస్తూ వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆగ్రహించారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

2లో



## రైతు రుణమాఫీపై హరీష్‌రావు చర్చకు రావాలి



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : రైతు రుణమాఫీ గురించి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఎక్కడికి వస్తారో రండి.. చర్చ పెడదామని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి అన్నారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏంటని ప్రశ్నించారు. ఎనిమిది నెలల్లో రేవంత్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏంటో డేటా తీసుకువస్తామని సవాల్ విసిరారు. 2018-24 వరకు వ్యవసాయేతర భూములకు రైతుబంధు రూ.25,676 కోట్లు ఇచ్చారని.. అందులో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎక్కువ మొత్తంలో డబ్బులు మళ్లాయని కోదండ రెడ్డి ఆరోపణలు చేశారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో కోదండరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఔటర్ రింగ్ రోడ్డుకు భూమి కోల్పోతే.. నష్టపరిహారం అప్పుడు వచ్చిందని అన్నారు. మొన్నటి వరకు కూడా రైతు బంధు వచ్చిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి నాలుగు గోడల మధ్య కుర్చీని నిర్ణయాలను రేవంత్ ప్రభుత్వం తీసుకోదని స్పష్టం చేశారు. రైతులకు రూ.2లక్షల కన్న ఎక్కువ రుణం ఉంటే.. పైన ఉన్న మొత్తం

2లో



## మాజీ ఆర్మీ చీఫ్ సుందరరాజన్ కన్నుమూత

చెన్నై, తెలంగాణ ముచ్చట్లు : ఇండియన్ ఆర్మీ మాజీ చీఫ్ సుందరరాజన్ పద్మనాభన్ ఇకలేరు. 83 ఏళ్ల పద్మనాభన్ వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో సోమవారం ఉదయం తమిళనాడు రాజధాని చెన్నైలోని తన నివాసంలో కన్నుమూశారు. పద్మనాభన్ 2000 సంవత్సరం నుంచి 2002 వరకు రెండేళ్లపాటు ఇండియన్

2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## ఒక లచ్చవ్వ అనుభవంలో చరిత్ర స్మృతులు

చరిత్రకూ మానవ అనుభవానికీ ఉన్న సంబంధం సృజనాత్మక సాహిత్యానికి గొప్ప వనరు. అలాంటి సాహిత్యం చరిత్ర రచనకు ఆకరంగా ఉపయోగపడుతుంది. కానీ విస్తృత జీవన చిత్రణకు అవకాశం ఉన్న నవల సామాజిక శాస్త్రాలకంటే భిన్నమైన పాత్ర పోషిస్తుంది. అప్పుడు నవల చరిత్రకు కాల్పనిక రూపంగానే మిగిలి పోదు. చరిత్ర చెప్పలేని విషయాలను చెప్పి సరి పెట్టుకోదు. చరిత్రను దాటి ముందుకు వెళుతుంది. ఇట్లాంటి చర్చకు నిలవగల చాలా లక్షణాలు ఉన్న నవల 'తల్లులు–బిడ్డలు'. దీన్ని మహముద్ హుస్సేన్ రాశారు. రెండు సార్లు అరెస్టయి, జైలు జీవితం గడిపిన రచయిత సరిగ్గా ఈ నవల విడుదలైన రెండేళ్లకు మళ్ళీ జూలై 8న ఒక అక్రమ కేసులో అరెస్టయ్యాడు. యాభైఏళ్ల కింద ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో కొద్ది మంది యువకులు ఆరంభించిన విప్లవోద్యమం దగ్గర ఈ నవల కూడా మొదలవుతుంది. వాళ్లకు అంతక ముందు ఎలాంటి పోరాట అనుభవం లేదు. కాక పోతే గతంలో జరిగిన అన్ని పోరాటాల కంటే పూర్తి భిన్నమైన ఆలోచనలతో పని ఆరంభించారు. పాత కమ్యూనిస్టు ఉద్యమం ఆర్థిక పోరాటాలకు, స్థానిక సమస్యలకు మాత్రమే పరిమితమై ఉండింది. కానీ ఈ యువకులు సింగరేణి బొగ్గు గనులు ఉన్న చిన్న ప్రాంతంలో ఆరంభించిన నిర్దిష్ట పోరాటానికి దేశవ్యాప్త సార్వజనీన రాజకీయ సాంస్కృతిక లక్ష్యం ఉన్నది. సింగరేణి అనే నిర్దిష్ట వాస్తవం దగ్గర నిలబడి దేశాన్ని ప్రభావితం చేయగల పోరాటానికి కార్మికవర్గాన్ని సిద్ధం చేయాలనుకున్నారు. దీని కోసం సమాజానికి, ద్యమాలకు ఉండగల అన్ని రకాల సంప్రదాయక భావ జాలాలను తిరస్కరించారు. కొత్త అన్వేషణ మొదలు పెట్టారు. ఆ రకంగా వాళ్లు ఒక కొత్త రాజకీయ సాంస్కృతిక చట్రాన్ని ప్రతిపాదించి ముందుకు తీసికెళ్లారు. అనేక సిద్ధాంత, సైనిక ఆటుపోట్ల మధ్య కూడా అది భవిష్యత్‌లోకి విస్తరిస్తున్నది.

తల్లులు బిడ్డలు నవల ఇతివృత్తం వ్యక్తుల జీవిత విశేషం కాదు. పాత నుంచి బైటపడే క్రమంలో లక్షలాది మంది గడించిన అనుభవాన్నంతా వస్తువుగా స్వీకరించింది. ఇంత విస్తృత కథనానికి మళ్లీ గజ్జల లచ్చవ్వ అనే ఒక మహిళ అనుభవం ఫోకస్ పాయింట్. ఏది నవల అవుతుందో, ఎట్లా నవల అవుతుందో, నవలలోనే చెప్పవలసింది ఏమిటో తెలిసి రాసిన ఐదు వందల పేజీల నవల ఇది. అప్పటి భౌతిక పరిస్థితులు, వాటిలో మానవ జోక్యం, దానికి ఉన్న అవకాశాలు చరిత్రకు సంబంధించినవి. అట్లా ఈ నవల చరిత్ర ఋనుంచి వచ్చిందే. కానీ ఆ సమూహం పొందిన అనుభవం ఈ నవలా ఇతివృత్తం. క్రమంగా ఆ అనుభవం వందల వేల కుటుంబాల, లక్షలాది కార్మికుల, రైతు కూలీల, అంటరాని కులాల, మధ్య తరగతి జనాల, స్త్రీల, పురుషుల జీవితంగా మారింది. వాళ్లందరూ భాగమై ఉన్న మానవ సంబంధాల సంఘర్షణగా మారింది. దాన్ని చెప్పడానికి హుస్సేన్ ఈ నవల రాశారు. సంప్రదాయక నవలా నిర్మాణం వైపు నుంచి చూసినప్పుడు 'తల్లులు బిడ్డలు' మీద విమర్శలు ఉండవచ్చు. కానీ జీవితాన్నే సంప్రదాయకంగా చూడకూడదనే చైతన్యం నుంచి, ఆచరణ నుంచి పోగుపడిన అనుభవం దీని ఇతివృత్తం. కాబట్టి రచయిత ఏ ప్రామాణిక పద్ధతులనూ పాటించలేదు. దీన్ని ఆయన చారిత్రాత్మక స్మృతులు అంటూనే నవలా నిర్మాణంలో రావాల్సిన విప్లవాత్మక మార్పులను చర్చనీయాంశం చేసే శిల్పాన్ని ఎంచుకున్నారు. నవలతో సహా సాహిత్య ప్రక్రియలన్నీ మానవ సంస్కృతికి సంబంధించినవి. జీవన సంస్కృతి మారే క్రమంలో కళా రూపాల ప్రమాణాలు కూడా మారవలసి ఉంటుంది. ఈ దృష్టితో చూసినప్పుడు హుస్సేన్ తీసుకొచ్చిన శిల్పపరమైన మార్పులు పాఠకులకు సన్నిహితమైనవి.

ఈ నవలలో మనకు రచయిత కూడా కనిపిస్తారు. కానీ కథ రచయిత చెప్పరు. ప్రజలందరి గాఢమైన అనుభవాన్ని కథలోకి మళ్లించి ఆబ్జెక్టివ్‌గా, గ్రాఫికల్‌గా చెబుతూపోతారు. ఒక ఆలోచన నుంచి మరో కొత్త ఆలోచన రావడానికి, ఒక పని నుంచి అంతకంటే ఉన్నతమైన పనిలోకి సాగడానికి మనుషులు అనుభవించే ప్రయాస అంతా రాశారు. అనేక సమూహాల అనుభవంగా, ఒక కాలపు అనుభవంగా చెబుతారు. తీవ్రమైన భావోద్వేగాలు, అసాధారణమైన సాహసాలు, విపరీతమైన సందిగ్ధతలు, నిలువ నీటిలో ఒక చిన్న కదలిక తేవడానికి లెక్కలేనన్ని ప్రయత్నాలు, అత్యంత సృజనాత్మకమైన ఊహలు ధరించే వాస్తవ రూపాలు.. నవలగా మారాయి. ఈ క్రమంలో ఇందులోకి వచ్చిన దుఃఖం, తెగువ ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. నడుస్తున్న చరిత్రతోపాటు ప్రజల అనుభవం ఎన్నెన్ని రూపాల్లో విస్తరించేదీ చిత్రించడమే ఈ నవల ప్రత్యేకత.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

వాహనాదారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం భారీ వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం ఇప్పటికే వెల్లడించింది. దీంతో ఎల్లో అలర్ట్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు.. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల కూడిన వానలు పడతాయని వెల్లడించింది. ఆగస్ట్ 20వ తేద వరకు తెలంగాణలోని అత్యధిక జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసిన విషయం విధితమే.

## మంత్రి సీతక్కకు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్..

**అవును.. అంతా మేమే!**

'చెంచు మహిళపై అఘాయిత్యం జరిగితే మా నాయకులు వెళ్లే వరకూ పట్టించుకున్న వారు లేరు. షాద్ నగర్‌లో ఒక దళిత మహిళపై అఘాయిత్యం జరిగితే మా నాయకులు వెళ్ళే వరకు పట్టించుకోలేదు. మేము గొడవ చేస్తే పోలీసు అధికారిని సస్పెండ్ చేశారు. మహిళలు, పిల్లలు, ప్రజలు శాంతియుతంగా బ్రతికే విధంగా మహిళా కమీషన్, ప్రభుత్వం చూసుకోవాలి. హైదరాబాద్ నగరంలో మర్డర్లు జరుగుతుంటే ఆపే తెలివి లేదు. అఘాయిత్యాలు పెరుగుతుంటే పట్టించుకునే నాథుడు లేడు. రాష్ట్రానికి హోంమంత్రి దిక్కు లేదు. నేను పొరపాటున నోరుజారి ఒక మాట అంటే క్షమాపణ చెప్పాను. ప్రపంచంలో ఇంతకంటే పెద్ద సమస్య లేనట్లు దాన్నే సమస్య చేస్తున్నారు. దానికి రాజకీయ రంగు పులుముతున్నారు. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అఘాయిత్యాలపై విచారణ జరపండి. అప్పుడు శాంతి భద్రతలు ఎలా ఉండనో ఎప్పుడు ఎలా ఉన్నాయో కమిషన్ వేయండి. షీ టీమ్స్ పెట్టింది ఎవరు..?. భరోసా కేంద్రాలు పెట్టింది ఎవరు..?. ఉమెన్స్ సేఫ్టీ వింగ్ స్టార్ట్ చేసింది ఎవరు..? దిశలాంటి ఘటనలో తెలంగాణ లాంటి న్యాయం చేయాలని కోల్‌కతా ఘటనలో కోరుతున్నారు. దట్ ఈజ్ కేసిఆర్, మీకు మాట్లాడే అర్హత ఉందా?. హత్యలు జరుగుతుంటే పట్టించుకునే నాథుడు లేడు. మీరు మాట్లాడతారా?' అని సీతక్కతో పాటు ప్రభుత్వంపై కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

**ఇంతకీ సీతక్క ఏమన్నారు..?**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై నేరాలు పెరిగిపోయాయంటూ బీఆర్ఎస్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి తొమ్మిదేండ్ల కాలంలో మొత్తం 1,57,610 కేసులు నమోదు అయ్యాయని లెక్కలు తీసి మరీ చెప్పారు. కేంద్ర హోంశాఖ పరిధిలోని నేషనల్ క్రైమ్ రికార్డుల బ్యూరో ఈ గణాంకాలను వెల్లడించిందని, ఇవన్నీ మహిళలపై జరిగిన నేరాలను పోలీసులు కేసులుగా నమోదు చేసినవేనని అన్నారు. మహిళా కమిషన్‌ను తాము కూడా కలుస్తామని.. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన నేరాలు వివరాలన్నింటినీ సమర్పిస్తామని సీతక్క అన్నారు. ఈ వ్యాఖ్యలకు ఒకరోజు ఆలస్యంగా స్పందించిన కేటీఆర్ పైవిధంగా కౌంటర్ ఇచ్చారు.

## రైతు రుణమాఫీ కాని వారందరికీ త్వరలోనే చేస్తాం..

తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు..

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. " కేంద్ర బీజేపీ ప్రభుత్వం, తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అన్నదాతలను ఏనాడూ పట్టించుకోలేదు. పకృతి వైపరీత్యాలకు నష్టపోయిన రైతన్నలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏరోజూ ఆదుకోలేదు. రుణమాఫీ చేతగాని గత ప్రభుత్వం మాపై విమర్శలు చేయడం హాస్యాస్పదం. ఇంత వేగంగా మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌దే. కొన్ని కారణాల వల్ల కొంతమందికి మాఫీ జగలేదన్నది వాస్తవం. వారి సమస్య త్వరలోనే పరిష్కరించి నగదు అందజేస్తాం. మాఫీ కాని రైతులను బీఆర్ఎస్, బీజేపీ నేతలు రెచ్చగొడుతున్నారు. వారిని ఉద్దేశపూర్వకంగా రెడ్లపైకి తెస్తున్నారు. ప్రతిపక్షాల మాటలను రైతులు వినొద్దు. త్వరలోనే మీకు పూర్తి రుణ మాఫీ చేస్తాం.

అందుకే మాఫీ అవ్వలేదు..

రెండుసార్లు రూ.లక్ష రుణమాఫీ ప్రకటించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి, రెండో దశలో చేసిన రుణమాఫీ రైతుల వడ్డీకే సరిపోయింది. అలాంటి నేతలు ఇవాళ మాపై విమర్శలు చేస్తున్నారు. ఏ కారణం చేతనైనా రుణమాఫీ కాకపోతే త్వరలోనే అవుతుంది. రైతులు కంగారు పడాల్సిన పనిలేదు. లక్షా 20వేల ఖాతాల ఆధార్ నెంబర్లు సరిగా లేకపోవడం వల్ల ఆ రైతులకు రుణమాఫీ ఆగింది. అలాగే లక్షా 61వేల అకౌంట్లకు ఆధార్, పాస్ బుక్ పేర్లు వేర్వేరుగా ఉన్నాయి. లక్షా 50వేల ఖాతాల్లో బ్యాంకు తప్పిదాలు ఉన్నాయి. 4లక్షల 83వేల అకౌంట్లకు రేషన్ కార్డు వెరిఫికేషన్ చేయాల్సి ఉంది. మరో 8లక్షల అకౌంట్లకు రూ.2లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్నాయి. వీటన్నింటిని పరిష్కరిస్తాం. రూ.2లక్షలపైన రుణాలు ఉన్న రైతులు పైమొత్తం చెల్లించిన తర్వాత వారికి రుణమాఫీ అవుతుంది. సమస్యల పరిష్కారానికి అన్ని మండల కేంద్రాల్లో ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేశాం. అర్హత ఉన్న ప్రతీ రైతుకు రుణమాఫీ జరుగుతుంది" అని చెప్పారు.

## సర్వజ్ఞలో రక్షాబంధన్ వేడుకలు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : స్థానిక వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల నందు సోమవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదు వుతున్న విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వి నాగేంద్ర కుమార్ నీలిమ పాల్గొని రక్షాబంధన్ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ రక్షాబంధన్ సోదరి, సోదరులకు బంధానికి నిర్వచనంగా వారి బాంధవ్యం కలకాలం నిలవాలని జరుపుకునే పండుగ అని అన్నకు చెల్లి అండగా, చెల్లి కి అన్న తోడుగా జీవితాంతం ఉంటామని భరోసా ఇచ్చే పండుగ అని రక్షాబంధన్ పండుగను రాఖీ పండుగ అని రాఖీ పౌర్ణమి అని కూడా అంటారని తెలిపారు. అదేవిధంగా రక్షాబంధన్ యొక్క ప్రాముఖ్యత మరియు రక్షాబంధనం ఎప్పుడు ఎలా మొదలైంది. దాని వెనుక. ఉన్న కారణాన్ని తెలుపుతూ ఇలా వివరించారు. పురాణాల ప్రకారం ఆసురులకు, దేవతలకు దాదాపు 12 సంవత్సరాలు యుద్ధం జరిగింది. ఆ సమయంలో ఇంద్రుని ఇంటిపై ఓ రాక్షసి దాడి చేసి ఆక్రమించుకుంది. అప్పుడు ఇంద్రుని సతీమణి శచి దేవి తనకు సహాయం కావాలని శ్రీమహావిష్ణువు వద్దకు వెళ్లి వేడుకుంది. అప్పుడు ఇంద్రుడిని కాపాడటానికి విష్ణువు తన మణికట్టు చుట్టూ పత్తితో తయారుచేసిన ఓ పవిత్రమైన దారాన్ని కట్టాలని సూచించాడు. అప్పుడు శచి దేవి కోరిక మేరకు విష్ణువు రాక్షసిని అంతమొందిస్తాడు. ఆ తర్వాత ఇంద్రుడు త్రిలోకాధిపత్యాన్ని పొందుతాడు. అలా శచి దేవి రక్షాబంధన్ పండుగను ప్రారంభించగా..... నాటి నుండి నేటి వరకు మనం రక్షాబంధన్ పండుగను జరుపుకుంటున్నాము అని తెలిపారు. అలాగే డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ సోదరి ప్రేమ, అను, ఆప్యాయత రక్షణగా నిలిచే తత్వం, విశాల దృక్పథం మేళవింపుగా రాఖీ పండుగను పేర్కొంటారని, కుటుంబంలో చిన్నప్పటి నుంచి ఆప్యాయతలు పంచుకుంటూ, కష్టసుఖాల్లో కలసి మెలసి ఉండి అనుబంధాలను చాటుకుంటున్న సోదరి, సోదరులు రక్షాబంధనంతో సోదరి ప్రేమ మరింత బలపడుతుందని రక్షాబంధన్ రోజు సోదరీమణులు, సోదరుల ముంజేతికి రక్ష కట్టి, మిఠాయి తినిపిస్తారని తెలిపారు. నేటి ఆధునిక కాలంలో బంధాలు, బంధుత్వాలు, మానవత్వాలు మరుగున పడుతున్న నేటి కాలంలో ఇంకా రక్తసంబంధం వెలుగులను సోదరి సోదరీమణులలో రక్షాబంధస్ మహోన్నతంగా నిలుపుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ప్రిన్సిపాల్ అరుణ దీప్తి, పవిత్ర, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలికకు అండగా నిలిచిన సీఎం రేవంత్...

రేవంత్ రెడ్డి "నేనున్నానంటూ" బాసటగా నిలిచారు. బాలికకు అన్ని విధాలుగా అండగా నిలవాలని కలెక్టర్‌కు సీఎం ఆదేశాలు జారీ చేశారు. తల్లి ఆత్మహత్యతో ఒంటరిగా మిగిలిపోయిన బాలిక దుర్గకు అన్ని విధాలా అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. నిర్మల్ జిల్లా తానూర్ మండలం బేల్‌తరోడా గ్రామానికి చెందిన ఒంటరి మహిళ మేర గంగామణి (36) శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆమె ఏకైక కుమార్తె దుర్గ (11) అనాథగా మిగిలింది. తల్లి అంత్యక్రియలకు డబ్బులేకపోవడంతో దుర్గ భిక్షాటన చేసింది. విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. బాలికకు విద్యా,వైద్య, ఇతర అవసరాలకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ అభినవ్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాల మేరకు బాలికకు ఉచిత విద్య అందించేందుకు గురుకుల పాఠశాలలో చేర్చుతామని కలెక్టర్ వెల్లడించారు. వైద్యం, ఇతర సమస్యలేమైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

## రుణమాఫీ కాలేదంటే.. అరెస్ట్ చేస్తారా

రుణమాఫీ సమస్యకు పరిష్కారం చూపకుండా, పోలీసులను పురమాయించి గొంతెత్తిన వారిని బెదిరించడం, అణగదొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఒకవైపు రైతుబంధు రాక, మరోవైపు రుణమాఫీ కాక అన్నదాత ఆవేదనలో ఉన్నాడని చెప్పారు. వ్యవసాయ పనులు చేసుకోవాలా లేక రుణమాఫీ కోసం ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలా అంటూ కన్నీరు పెట్టుకుంటున్నారని వెల్లడించారు. ఏకకాలంలో ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆచరణలో మాత్రం అట్టర్ ఎలాప్ అయ్యారని ఎద్దేవాచేశారు. నమ్మి ఓటేసినందుకు రైతన్నను నట్టేట ముంచారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడ్డట్లు చరిత్రలో లేదన్న విషయాన్ని కాంగ్రెస్ పాలకులు మరిచిపోయినట్లున్నారని చెప్పారు. ఇప్పటికైనా కండ్లుతెరిచి రైతులందరికీ రుణమాఫీ చేయాలని, ఆందోళనలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేశారు. అదిలాబాద్ సహా ఇతర జిల్లాల్లో రైతన్నలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే అరెస్టు చేసిన రైతన్నలకు అండగా బీఆర్ఎస్ పార్టీ కార్యచరణ ప్రకటిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రైతు రుణమాఫీపై హరీష్‌రావు చర్చకు రావాలి

చెల్లిస్తే.. రూ. 2 లక్షల వరకు ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తుందని కోదండ రెడ్డి స్పష్టం చేశారు.రైతాంగాన్ని అనవసరంగా కన్ఫ్యూజన్ చేయొద్దని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు కోలుకొని విధంగా కేసీఆర్‌పాలనలో రైతులు అప్పుల పాలుఅయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్‌రావు దగ్గర వాస్తవంగా రుణమాఫీ కానీ రైతుల జాబితా ఉంటే ప్రభుత్వానికి పంపించాలని సవాల్ విసిరారు. హరీష్ గాలి మాటలు మాట్లాడవద్దని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణితో చేసిన తప్పులు ROR చట్టం అమలుతో బయటపడతాయని కోదండరెడ్డి పేర్కొన్నారు.

## మాజీ ఆర్మీ చీఫ్ సుందరరాజన్ కన్నుమూత

ఆర్మీ చీఫ్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2002 డిసెంబర్ 31న సుందర రాజన్ ఆర్మీ చీఫ్‌గా పదవీ విరమణ చేశారు. ఆర్మీ చీఫ్‌గా నియమితులు కాకముందు ఆయన సౌతర్న్ కమాండ్‌లో జనరల్ కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. మొత్తానికి 1960 నుంచి 2002 వరకు ఆయన 43 ఏళ్లపాటు ఆర్మీకి సేవలు అందించారు. పద్మనాభన్ ఇండియన్ ఆర్మీ 19వ చీఫ్‌గా పనిచేశారు. ఆయన 1940 డిసెంబర్ 5న కేరళ రాజధాని తిరువనంతపురంలో జన్మించారు.

## ఆర్జేసి కృష్ణ కు రాఖీలు కట్టిన మహిళా అధ్యాపకులు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం ఎస్.బి.ఐ.టి, ఆర్జేసి విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ కు రక్షాబంధన్ సందర్భం గా ఆర్జేసి మహిళా అధ్యాపకులు, ఉద్యోగినులు రాఖీలు కట్టారు. తమకు కళాశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆర్థిక రక్షణ అందిస్తున్న తమ కళాశాల ఛైర్మన్ కు ఆనందోత్సవాల తో రక్షా బంధన%శీ% కట్టి తమ ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు. మహిళా అధ్యాపకులు, ఉద్యోగినులు కృష్ణ ముంజేతి కి రక్షలు కట్టి మిఠాయి లు తినిపించి సోదర ప్రేమ ను వెల్లడించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు సునంద, జ్యోతి,జ్యోతిర్మయి, ఉద్యోగులు సంధ్య,సునీత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU తెలుగు దిన పత్రిక TELTEL12273



# రాఖి వేడుకలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : శ్రావణ పౌర్ణమి సందర్భంగా జరిగిన రక్షాబంధన్ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ వేకల మల్లిబాబు యాదవ్ కుటుంబ సభ్యులతో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో సోదర, సోదరీమణుల అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు అనుబంధం,ప్రేమ అతి పవిత్రమైనదని, ఒక సోదరి కట్టే రక్షాబంధనం అంటే మెట్టినింటిలో తనకు ఆపద వచ్చిన రాకున్నా ఒక సోదరుడుగా నాకు రక్షగా ఉండాలని రక్షాబంధనం కడితే ఆ గుర్తుగా జీవితకాలం తోడుంటానని ఒక సోదరుడు చేసే ప్రతిజ్ఞ రాఖీ పండుగని, అనాదిగా హిందూ సాంప్రదాయపరంగా వచ్చే ఈ రక్షాబంధనం ఈ రోజులలో కూడా మరిచిపోకుండా అందరూ జరుపుకోవడం చాలా గొప్ప విషయమని అభివర్ణించారు. ఈ స్పీడ్ యుగంలో కూడా కనీసం ఈ రోజైనా సోదర సోదరీమణులు మనసు విప్పుకుని మాట్లాడే సమయం దొరుకుతుందని, గత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటారని, గతంలో ఏవైనా కుటుంబ కలహాలు మనస్పర్ధలు జరిగి ఉంటే వాటిని మర్చిపోయి అన్నా చెల్లెలు కలిసిపోతారని ప్రతి ఒక్కరూ ఈ పండగను ఆనందంతో సంతోషంతో జరుపుకోవాలని మల్లీ బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెల్లెల్లు సైదమ్మ, పద్మ.కుటుంబ సభ్యులు ధనలక్ష్మి. కవిత తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో రాఖీ వేడుకలు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : రాఖీ పౌర్ణమి వేడుకలు ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. వేడుకల సందర్భంగా పలువురు మహిళలు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో గ్రామ మాజీ సర్పంచ్ శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాఖీ వేడుకల్లోనూ దయాకర్ రెడ్డిపాల్గొన్నారు.రాఖీ వేడుక జరుపుకుంటున్న సోదరసోదరిమనులకు పండుగా శుభాకాంక్షలు తెలిపారు.

# ఖమ్మం ఫోటోగ్రాఫర్ సంపత్ కు రాష్ట్రస్థాయి అవార్డులు




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఐదు విభాగాల్లో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో ఖమ్మానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ చావా సంపత్ కుమార్ తీసిన ఫోటోలు మహాలక్ష్మి , రైతు భరోసా రెండు విభాగాల్లోనూ రాష్ట్రస్థాయి అత్యుత్తమ ప్రతిభా పురస్కారం, మెమెంటోలు లభించాయి. ఈ పోటీల్లో రాష్ట్ర లోని పలు జిల్లాలకు చెందిన వందలాది మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. హైదరాబాద్ గ్రీన్ పార్క్ హొటల్ లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖా ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా సంపత్ కుమార్ అవార్డు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా అకాడమీ అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి రాఖీ కట్టిన మహిళలు



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో రాఖీ పండగ సందర్భంగా మహనీయుడు అంబేద్కర్ విగ్రహానికి రాఖి కట్టి, స్వీట్లు పంపిణీ చేసి రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ నాయకులు హాజరై మాట్లాడుతూ.. 70 కోట్ల మంది మహిళల కి అంబేద్కర్ కి మించిన అన్నయ్య ఎవరు లేరని,నేడు భారతీయ మహిళా లోకానికి....ఓటు హక్కు,విద్యా హక్కు, ఉద్యోగ హక్కు,మహిళా కార్మిక హక్కు, మహిళా రాజకీయ హక్కు,ఆస్తి హక్కు, వివాహ,విడాకుల హక్కు,ఆర్థిక హక్కు ఇన్ని హక్కులు ఇచ్చిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. వంటింటికి బంధీలుగా పురుషుడి పాదాల క్రింద నలిగిపోయిన బానిస గా వున్న స్త్రీ సంకెళ్లను బద్దలు కొట్టింది బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. అందుకే "మహిళ ల పాలిట దేవుడైన "అంబేద్కర్ అన్నయ్య" విగ్రహానికి.. ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యం లో మహిళలంతా రాఖీలు కడదాం...ఉద్యమాన్ని కొనసాగిద్దాం..రుణం తీర్చుకుందాం. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులునత్తి సుధాకర్ మహారాజ్,మాదిగ జాగృతి సంఘం సభ్యులు రామగళ్ళ ఈశ్వరయ్య మహారాజ్,రాములు మహారాజ్,భగవంతు మహారాజ్ నాయకులు గ్రామ మహిళలు చిన్నారులతో కలిసి అంబేద్కర్ గారి విగ్రహానికి రాఖీలు కట్టడం జరిగింది.

# స్మార్ట్ కిడ్జ్ లో ఉత్సాహంగా రక్షాబంధన్




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం రక్షాబంధన్ వేడుకలు ఆనందోత్సవాలలో జరిగాయి. సోదర ప్రేమకు ప్రతీకంగా నిలిచిన రాఖీ పౌర్ణమి ఉత్సాహాన్ని పాఠశాల చిన్నారులు సంబరంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినీలు తమ తరగతిలోని విద్యార్థులకు రక్షణ కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. అబ్బాయిల ముంజేతికి అమ్మాయిలు రాఖీ కట్టి మిఠాయి తినిపించి తమ సోదర ప్రేమను చాటి చెప్పారు. రాఖీ పౌర్ణమి వేడుకలలో పాఠశాలలో సంబరాలు వెల్లి విరిసాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ అనంతమైన సహోదర ప్రేమకు రక్షాబంధన్ దర్పణంగా నిలుస్తుందని అన్నారు .చిన్నారుల్లో రక్షాబంధన్ విశిష్టతను తెలియజేసేందుకు తమ పాఠశాలలో ఈ వేడుకలను నిర్వహించాము అన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యను అందించి మన విద్యార్థుల్లో సోదరభావం పెంపొంది తోటి వారి పట్ల గౌరవం పెరిగి అందరము సమానమనే భావన వెల్లి విరుస్తుందని తెలియజేశారు. తద్వారా సమాజంలో వికృతి భావనలు తొలిగిపోయి ప్రతి ఒక్కరికి రక్షణ కవచంగా నిలవాలని భావన పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆశావాహ దృక్పధంతో ముందుకు సాగాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : జీవితంలో ఎప్పుడు నిరుత్సాహ పడొద్దని, ఆశావాహ దృక్పధంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం స్థానిక లెనిన్ నగర్ లోని బాలల సదనాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలసదనంలోని బాలికలు కలెక్టర్ కు పూలతో స్వాగతం పలికారు. ముఖాముఖిగా బాలికలతో ముచ్చటించిన కలెక్టర్, వారితో ఒక అన్నగా భావించి, ఏ ఏ సమస్యలు ఉన్నాయో చెప్పాలన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని, బాలికలతో వేడుకలు చేసుకున్నారు. బాలసదానంలోని బాలికలు ఈ సందర్భంగా కలెక్టర్ కు రాఖీలు కట్టారు. కలెక్టర్ బాలికలకు కొత్త బట్టలు, మిఠాయిలు అందించారు. బాలికలకు కావాల్సిన విద్యా సామాగ్రిని కలెక్టర్ పంపిణీ చేశారు. బాలసదానంలో తల్లిదండ్రులు లేక తల్లి/తండ్రి కోల్పోయిన బాలికలు 31 మంది వసతి పొందుతున్నట్లు కలెక్టర్ అన్నారు. అనాధలయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. దశరా సెలవుల్లో బాలికలను వండర్ లా, రామోజీ ఫిలిం సిటీకి విహారానికి తీసుకెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. చదువుతోనే సమాజంలో గౌరవం, స్థానం లభిస్తుందని అన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ బాలికలకు ఉద్బోధించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# జనగామ జిల్లాలో ఉన్న చెరువులను గోదావరి జలాలతో నింపాలి

## - యాసారపు కరుణాకర్



జనగామ తెలంగాణ ముచ్చట్లు :ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవని కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయాయని మరియు చెరువులలో నీళ్లు లేక వ్యవసాయ బావులు మరియు బోర్లు మీద ఆధార పడి వ్యవసాయం చేస్తున్న రైతులు దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారని ఇప్పటికి చాలామంది రైతులు నీళ్లు లేక వరి నాట్లు వేయలేదని మరియు పత్తి ఇతర పంటలు ఎండిపోయే పరిస్థితి ఉన్న కారణంగా వెంటనే చెరువులను గోదావరి జిల్లాలతో నింపాలని ఈరోజు జనగామ కలెక్టరేట్ పరిపాలన అధికారి బి రవీందర్ వినతిపత్రం అందజేసిన జనగామ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్.

# రేజోనేన్స్ శ్రీనివాస నగర్ స్కూల్ లో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం శ్రీనివాస నగర్ లో గల పాఠశాలలో చాలా ఘనంగా రక్షా బంధన్ వేడుకలు ఎంతో ఉత్సాహంతో జరుపుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి ఒకరికి ఒకరు రక్షా బందన్ శుభాకాంక్షలు తెలుపుతూ రాఖీలు కట్టుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ నాగేంద్ర కుమార్ మరియు నీలిమ మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ళ మధ్య అనుభందాన్ని చాటే పండుగ రాఖీ పండుగ. రాఖి అంటే రక్షణ అని బ0ధన్ అంటే కట్టడం అని అర్థం అన్నా, తమ్ములు విజయం వైపు అడుగులు వెయ్యాలని ఉన్నత శిఖరాలు చేసుకోవాలని రాఖి కడుతుంది, సోదరుడు సోదరికి ఏ కష్టమైన అండగ నిలుస్తాడని హామీ ఇస్తూ తనను సంతోష పెట్టడానికి చిరు కానుకలు కూడా అందిస్తూ, అక్షింతలు చల్లుతూ ఆశీర్వదీస్తారు. అన్నంటే అమ్మ లో మొదటి సగం నాన్నలో రెండవ రెండవ సగం అన్నా న్నా చెల్లెళ్ళ అనురాగానికి గుర్తే రక్షా బంధనం అని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు వేడుకను ఘనంగా జరుపుకున్నారు

# శ్రీవారిని దర్శించుకున్న పయ్యావుల కేశవ్

అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు : కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్. సోమవారం రోజు తిరుమలలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్, దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారుడు వి.నరేందర్ రెడ్డి మరియు పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర తో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ దర్శించుకోవడం జరిగింది.

# చదువుతోనే సమాజంలో గౌరవం, స్థానం కలుగుతుంది

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : చదువుతోనే సమాజంలో గౌరవం, స్థానం కలుగుతుందని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. సోమవారం అదనపు కలెక్టర్, స్థానిక టేకులపల్లి లోని ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాల సందర్శించి, విద్యార్థినులకు కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో గదులు పరిశీలించారు. ఎన్ని టాయిలెట్ బ్లాకులు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ పరిశీలించి, వంట సామాగ్రి, కూరగాయలను తనిఖీ చేశారు. తాజా సరుకులు, కూరగాయలు వాడాలని అదనపు కలెక్టర్ అన్నారు. పరిశుభ్రతను పాటించాలని, ఆవరణలో నీరు నిల్వ కుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు

- సిఎం రేవంత్‌కు రాఖీ కట్టిన సీతక్క తదితరులు
- కెటిఆర్‌కు రాఖీ కట్టిన బిఆర్ఎస్ మహిళా నేతలు
- చెల్లెలు కవితతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న కెటిఆర్
- మహిళలకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే హరీష్ రావు







హైదరాబాద్,ఆగస్ట్19 తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు ఘనంగా కొనసాగాయి. జూబ్లీహిల్స్‌లో నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కతో పాటు పలువురు రాఖీ కట్టారు.రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సీతక్కతో పాటు ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి, రాగమయి, కార్పొరేషన్ చైర్మన్లు బండ్రు శోభారాణి, నెరేళ్ల శారద, కాల్వ సుజాత, తదితరులు రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. తనకు రాఖీలు కట్టిన మహిళా నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. సోదరీ సోదరుల మధ్య అనురాగాలకు, ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ అని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాఖీ పండగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మాయిలను గౌరవించుకోవాల్సిన అవసరాన్ని రాఖీ పండుగ చాటి చెబుతుందన్నారు. మహిళా భద్రతకు పాటుపడదామని రాఖీ పండుగ సందర్భంగా అందరూ ప్రతినభూనాలన్నారు. మహిళలను గౌరవించుకోవడం మన సంస్కృతి అని అన్నారు. ప్రతి అడపడుచు, అన్నదమ్ములతో ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని పంచుకునే పండగ రాఖీ పండగ అని అన్నారు. సోదరులు అందరూ బాగుండాలని ప్రతి ఆడబిడ్డ కోరుకుంటుందని తెలిపారు. సమాజంలో వస్తున్న రకరకాల మార్పులు వల్ల మహిళల పట్ల అనేక రకాల హింస జరుగుతుందన్నారు. ప్రతి సోదరుడు తన సోదరికి సమాజంలో ఎలా సెక్యూరిటీ, గౌరవం పొందాలి అనుకుంటారో.. అలాగే ప్రతి ఒక్కరూ తమ అక్క చెల్లమ్మల మాదిరి సమాజంలో ప్రతి ఆడబిడ్డను గౌరవించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి బిడ్డగా చూస్తే అఘాయిత్యాలు, అత్యాచారాలు జరగవన్నారు. ఆడబిడ్డలకు స్వేచ్ఛగా తిరేగే అవకాశం ఇద్దాం.. ఎదగనిద్దాం అంటూ అందరికీ రాఖి పండగ శుభాకాంక్షలు తెలిపారు. సీఎంకు కూడా రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపానని.. చాలా సంతోషంగా ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఇకపోతే తెలంగాణ భవన్‌లో రాఖీ పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మహిళా నేతలు రాఖీ కట్టారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ విప్ గొంగిడి సునీత, ఇతర నేతలు కేటీఆర్‌కు రాఖీ కట్టి హారతిపట్టారు. మాజీ మంత్రి సత్యవతి.. అక్షింతలు వేసి కేటీఆర్‌ను ఆశీర్వదించారు. రాఖీ పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. సాధారణ ప్రజలతోపాటు సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కూడా రాఖీ వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. జైల్లో ఉన్న తన సోదరి కల్వకుంట్ల కవిత ను ఉద్దేశించి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆవేదనతో కూడిన పోస్ట్ చేశారు. తన సోదరి కవిత ఈ రోజు తనకు రాఖీ కట్టలేకపోవచ్చునని, కానీ ఆమెకు ఏ కష్టమొచ్చినా తాను ఎళ్లవేలలా అండగా ఉంటానని కేటీఆర్ పేర్కొన్నారు. 'ఈ రోజు నువ్వు రాఖీ కట్టలేకపోవచ్చు. కానీ నీకు కష్టమొచ్చినా నేను అండగా ఉంటా' అని ఆయన పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు లవ్ సింబల్‌ను జతచేశారు. గతంలో సోదరి కవిత తనకు రాఖీ కట్టిన ఫొటోను షేర్ చేశారు. బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. పార్టీ మహిళా నేతలు హరీశ్‌రావుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టిన సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. అన్నా చె÷-లలెళ్ల బంధానికి ప్రతీక రాఖీ పండుగ అని చెప్పారు. పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహిళల శ్రేయస్సు, భద్రత కోసం కృషి చేస్తా నన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు సమన్వయంతో పనిచేయాలి

## - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులతో సీజనల్ వ్యాధుల నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు జిల్లాలో ఎక్కడ నమోదు అయిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో పాజిటివ్ కేసు నమోదు అయినా వెంటనే జిల్లా వైద్య అధికారి వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలని సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి పేరు, సేల్ నెంబర్, పూర్తి చిరునామా గ్రూప్ లో పెట్టాలని చెప్పారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి కుటుంబ సభ్యులతోపాటు చుట్టూ పక్కల జ్వరం సర్వే చేయడం, రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించడం జరగాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అధికారులు పాజిటివ్ వచ్చిన ఇంటికి చేరుకొని దోమల వ్యాప్తి ఎక్కడి నుండి జరుగుతుంది అనేది పసిగట్టి నివారణ చర్యలు తీసుకోవాలి. కుటుంబ సభ్యులను బయటకు పంపించి పైరత్రియం స్ప్రే చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో నమోదు అయిన పాజిటివ్ కేసులు జిల్లా వైద్య శాఖకు తెలిస్తేనే నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జ్వరం తో వచ్చే ప్రతి ఒక్కరి నుండి రక్త నమూనాలు సేకరించి డయగ్నోస్టిక్ కొరకు ఎలిజా సెంటర్ కు పంపించాలని సూచించారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ఎక్కువ మొత్తంలో వైద్య ఖర్చులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య రేటు తెలిపే సూచిక బోర్డులు ఆసుపత్రి ప్రవేశ ద్వారం వద్ద పెట్టాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్ లు అధిక సంఖ్యలో జరుగుచున్నాయని వీటిని కట్టడి చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో పని చేసే మహిళా డాక్టర్లకు, మహిళా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ భద్రత కలిస్తుందని తెలియజేశారు. రాత్రి వేళల్లో పనిచేసే చోట ఒక కానిస్టేబుల్ ను ఉంచేందుకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు కలిగిన నూతన ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్ లు, డయజ్ఞస్టిక్ సెంటర్లకు జిల్లా కమిటీ ద్వారా ఆమోదము కొత్తగా ఆసుపత్రులు, డయజ్ఞస్టిక్ సెంటర్లు, క్లినిక్ లు , పాత వాటికి రెన్యువల్ కోరుచు ఆన్లైన్ ద్వారా పెట్టుకున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పరిశీలించింది. దరఖాస్తులో నిబంధనల ప్రకారం సమర్పించిన డాక్యుమెంట్లు, ఫోటోలు పరిశీలించి అన్ని అర్హతలు ఉన్న వాటికి కమిటీ ద్వారా ఆమోదం తెలిపింది. నిబంధనల ప్రకారం లేని వాటిని తిరస్కరించింది. జిల్లా వైద్య అధికారి డా. జయచంద్ర మోహన్, అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, డా. సాయినాథ్ రెడ్డి, పి హెచ్.సి ల మెడికల్ డాక్టర్లు, ప్రైవేట్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తన ద్రోణి

## - రానున్న మూడు రోజులు భారీ వర్షాలు - పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వానలు - హైదరాబాద్ నగరంలో దంచికొట్టిన వాన - పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఇబ్బందులు

విజయవాడ/హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉత్తర కర్ణాటకను ఆనుకుని ఉన్న తెలంగాణలో ఆవర్తనం విస్తరించి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దీంతో ఐఎండీ రైన్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలకు తోడుగా గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతోపాటు పిడుగులు పడే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రతగా ఉండాలని ఐఎండీ సూచించింది. పొలం పనులకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని చెట్లకింద. బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని ఐఎండీ పేర్కొంది. తెలంగాణలో వర్షాలు దంచికొడు తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 3 రోజుల పాటు తెలంగాణలో వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం 25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో ఏపీలోనూ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయన్నారు. కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణలో రాగల మూడు రోజుల వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఆదివారం రోజు ఉత్తర అంతర్గత కర్ణాటక మరియు పరిసర తెలంగాణ ప్రాంతం వద్ద కొనసాగిన ఆవర్తనం ఈరోజు రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతోంది. నిన్నటి ద్రోణి, ఈరోజు రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో కొనసాగుతున్న ఆవర్తనం నుంచి తమిళనాడు మీదుగా కోమరిన్ ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ ఎత్తులో కొనసాగుతున్నది. ఈ కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాగల మూడు రోజుల్లో తెలంగాణలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి. మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా దంచి కొట్టిన వర్షం కారణంగా వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. మాన్?సూన్ టీమ్స్ రోడ్లపై వాటర్ లాగింగ్ ఏరియా క్లియర్ చేస్తుంటే.. పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసే పనిలో తలమునకలై ఉన్నారు. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల ఉన్నట్టుండి భారీ వర్షం కురిసింది. ఉరుములు లేవు. మెరుపులు లేవు. కాసేపట్లో మబ్బులు కమ్మాయి. కుండపోత కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, నాంపల్లి, కోఠితో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కారణంగా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారుల ఇక్కట్లు మాటలతో వర్ణించలేం. మాసబ్‌ట్యాంక్, ప్యారడైజ్, షేక్ పేట్ నాలా , రసూల్‌పుర, బేగంపేట, ఎన్టీఆర్ భవన్, జూబ్లీచెక్‌పోస్ట్‌లో ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు చాలా ఇబ్బంది పడ్డారు. జివహెచ్ఎంసి, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర ప్రజలను హెచ్చరించారు. సోమవారం మధ్యాహ్నం నుంచి ఎడతెరపి లేకుండా కుండ పోతగా వర్షం కురుస్తోంది. దీంతో పలు ప్రాంతాలు జలమయమైనాయి. ఈ వర్షం కారణంగా.. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది.ఒక్కసారిగా వర్షం ప్రారంభం కావడంతో.. వాహనాదారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం భారీ వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం ఇప్పటికే వెల్లడించింది. దీంతో ఎల్లో అలర్ట్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే.ఇంకోవైపు.. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల కూడిన వానలు పడతాయని వెల్లడించింది. ఆగస్ట్ 20వ తేద వరకు తెలంగాణలోని అత్యధిక జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసిన విషయం విదితమే.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమస్యలను పద్ధతిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎస్డిసి శిరీష, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఓబులమ్మ, శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ప్రజల నుంచి 276 అర్జీలను స్వీకరించడం జరిగింది. అర్జీదారుల సమస్యలను ఆలకిస్తూ సంబంధిత జిల్లా అధికారులకు అర్జీల పరిష్కారం నిమిత్తం తగు సూచనలు జారీ చేస్తూ, రెవెన్యూ సమస్యలపై సంబంధిత ఆర్డిఓ,తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మరియు ఫోన్ ద్వారా మాట్లాడుతూ లబ్ధిదారుల సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుని విధంగా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఇందులో వచ్చిన సమస్యలను పద్ధతిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల వారీగా వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఏ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను ఆ స్థాయిలోనే పరిష్కరించాలని, జిల్లా కేంద్రం వరకు అర్జీదారులు రావాల్సిన అవసరం లేకుండా అధికారులు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. ఇంతకుముందు వారంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికిహా వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.హాఎస్ఓపి ప్రకారం ఎంపీడీవోలకు దరఖాస్తు చేసుకుంటే అక్కడే అర్జీలకు పరిష్కారం అందించాలన్నారు.హాఆయా శాఖల పరిధిలో అధికారులు పనులు పక్కాగా చేయాలని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలు తగ్గేలా చూడాలన్నారు.హాసమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు అంతా దృష్టి పెట్టి పని చేయాలన్నారు.హాఅనంతపురం అర్బన్, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన సమస్యలపై ఎక్కువ అర్జీలు వచ్చాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అనంతపురం అర్బన్ తహసిల్దార్, మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను, డిఆర్ఓకు సూచించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళితే ఆలయాలకు వెళ్లినట్లుగా ప్రజలు భావించే విధంగా వారి సమస్యలను పరిష్కారం చూపి వారిలో భరోసా కల్పించే విధంగా కార్యాలయాలు, సిబ్బంది ఉండాలని అలాంటి నమ్మకాన్ని ప్రజలకు కల్పించాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలలో కారుణ్య నియామకాల ప్రక్రియ త్వరగా పూర్తి చేయు విధంగా చూడాలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పదోన్నతులలో ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అమలు చేసే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేయుటకు, పదోన్నతుల విషయంలో ఆయా శాఖాధిపతులకు లేఖలు పంపాలని, అలాగే డిప్యూటేషన్ పై పని చేస్తున్న వారి జాబితాను తయారుచేసి పూర్తిస్థాయిలో ఈ జిల్లాలోని పని చేయువిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వందలాది సంవత్సరాల నుండి ప్రసిద్ధిగాంచిన దేవాలయాలు, కట్టడాలు, స్థలాలను పరిరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉన్నందున, వందల సంవత్సరాల నాటి ఇతిహాసాన్ని కాపాడుకునేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయు విధంగా చూడాలని, గ్రామ, మండల, రెవెన్యూ స్థాయి అధికారుల వారి పర్యటనలో భాగంగా వాటిని పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత పురావస్తు శాఖ అధికారులను, డిఆర్ఓను ఆదేశించారు. ఇందులో భాగంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఆపాలని, ఈ విషయంలో కఠినమైన చర్యలు తీసుకునే విధంగా చూడాలని ఆదేశించి ఉన్నారని ఆర్డీవోలు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా తుంగభద్ర 19వ గేటు పనులను దిగ్విజయంగా పూర్తి చేసినందుకు సంబంధిత శాఖ ఇంజనీర్లకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలోహాఎస్డిసి శిరీష, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిసిహెచ్ఎస్ పాల్ డా.రవికుమార్, డిటిసి వీర్రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజారావు, కలెక్టరేట్ ఏవోహాజి.మారుతీ, సిపిఓ అశోక్ కుమార్, డీఆర్డీఏ పిడి ఓబులమ్మ,హాడ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, హార్టికల్చర్ డిడి ఫిరోజ్ ఖాన్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, డీఎస్ఓ శోభారాణి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, చేనేత జౌళి శాఖ ఏడి అప్పాజీ, మార్కెటింగ్ ఏడీ చౌదరి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిసిఓ అరుణకుమారి, పాల్గొన్నారు.

# బి. ఎడ్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏకేయూ వైస్ ఛాన్సలర్

## - మరో మూడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన సి.ఈ. డాక్టర్ రాజు - ప్రశాంత వాతావరణం లోన్ పరీక్షల నిర్వహణ

ఒంగోలు, తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధి లోని 110 బి.ఎడ్ కళాశాలలలో చదువుతున్న 11015 మంది విద్యార్థులకు మొదటి సంవత్సరం, మొదటి సెమిస్టర్ విద్యార్థులకు సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభ మయ్యాయి. మొత్తం 45 పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్షలు జరుగుతుండగా, ఒంగోలు నగరం లోని చివుకుల శ్రీ రామ శర్మ డిగ్రీ కళాశాల కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఏ.కే.యూ.ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించి యూనివర్సిటీ కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని పరీక్షా కేంద్రం నిర్వాహకులకు ఆయన సూచించారు.విద్యార్థులు పరీక్షలను వ్రాస్తున్న విధానాన్ని సైతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి నిశితంగా పరిశీలించారు. ఈ పరీక్షా కేంద్రంలో బి.ఏ అండ్ కే.ఆర్.బి.ఎడ్. కళాశాల, మేదరమెట్ల, అక్షర బి.ఎడ్.కళాశాల, గుళ్లాపల్లి, రమేష్ బి.ఎడ్. కళాశాల, సంత నూతలపాడుకు చెందిన విద్యార్థులు పరీక్షలకు హాజరవు తున్నారు.ఒంగోలు నగరంలో మిగిలిన ఏ.కే.వి.కే.డిగ్రీ కళాశాల, శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల, గీతం డిగ్రీ కళాశాల పరీక్షా



కేంద్రాలను ఏ.కే.యూ. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే.వి.ఎన్.రాజు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వి.సి. ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి వెంట సి.ఎస్.ఆర్.శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసులు, సి. ఈ డాక్టర్ రాజు వెంట ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, యూనివర్సిటీ పరిశీలకులు ఉన్నారు. పరీక్షలు సజావుగా, సక్రమంగా ప్రశాంత వాతావరణంలో జరుగు తున్నాయని యూనివర్సిటీ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

# పది నిమిషాల్లో అర్జి పరిష్కారం

## - విభిన్న ప్రతిభావంతుడైన విద్యార్థి కోరిన వెంటనే డయాస్పె ప్లేయర్ అందించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



ఏలూరు,తెలంగాణ ముచ్చట్లు : విభిన్న ప్రతిభావంతుడైన విద్యార్థి కోరిన వెంటనే డయాస్పె ప్లేయర్ ని పది నిమిషాలలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అందజేశారు. ఏలూరు కండ్రికగూడెంకు చెందిన కందుల మిలన్ శ్యాం (17) ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మీకోసం కార్యక్రమంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ వారిని కలిసి తన విద్యాభ్యాసం కోసం డయాస్పె ప్లేయర్ అవసరమని అర్జీ అందజేశాడు. వెంటనే జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి స్పందించి విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారులతో మాట్లాడి ప్లేయర్ ను తెప్పించారు. 10 నిమిషాల్లో ఆ ప్లేయర్ ను శ్యాం కు అందజేసి సమస్య పరిష్కరించారు. క్లాస్ రూం లో బోర్డుపై చెప్పిన విషయాన్ని రికార్డ్ చేసుకుని ఇంటి దగ్గర వాటిని తిరిగి వినే దుకు ఈ డయాస్పె ప్లేయర్ ఉపయోగపడుతుంది. అడిగిన వెంటనే ప్లేయర్ అందించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ని శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా పలువురు అధికారులు కూడా కలెక్టర్ ను అభినందించారు.

# అస్వస్థతకు గురైన పిల్లలకు కేజీహెచ్లో మెరుగైన వైద్యం

## - బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





విశాఖపట్టణం, తెలంగాణ ముచ్చట్లు : అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన చిన్నారులకు కేజీహెచ్లో మెరుగైన వైద్యం అందుతోందని, వైద్యులు అన్ని రకాలుగా పర్యవేక్షిస్తున్నారని విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం అనకాపల్లి ఏరియా ఆసుపత్రి నుంచి మెరుగైన వైద్యం కోసం చిన్నారులను కేజీహెచ్ కు తీసుకురాగా కలెక్టర్ వెళ్లి పరామర్శించారు. చిన్నారులతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. వారిలో మనోధైర్యం నింపే ప్రయత్నం చేశారు. మొత్తం 14 మంది పిల్లలు అనకాపల్లి నుంచి వచ్చారని వారందరికీ ప్రస్తుతం పిల్లల వార్డులో వైద్య నిపుణుల పర్యవేక్షణలో మెరుగైన వైద్యం అందుతోందని పేర్కొన్నారు. అందరి పరిస్థితీ బాగానే ఉందని భయపడాల్సిన పని లేదని అన్నారు.

# మనసుపెట్టి తెలివితో పనిచేయండి

నంద్యాల, : ప్రజా సమస్యల పరి ష్కార వేదిక, ముఖ్య మంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులు కూడ రీఓపెన్ అవుతున్నాయని సంబంధిత జిల్లా అధికారులు మనసుపెట్టి తెలివితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా ప్రత్యేక ఓటర్ల నమోదు, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన దరఖాస్తుల స్వీకరణ, సాధారణ బదిలీలు తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులలో 41 ఫిర్యాదులు రీ ఓపెన్ అయ్యాయని, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన 84 దరఖాస్తులో కూడా ఒక దరఖాస్తు రీఓపన్ అయినప్పటికీ సంబంధిత జిల్లా అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడం సరికాదన్నారు. సంబంధిత అధికారుల జాబితా తనకు ఇవ్వాలని కలెక్టర్ డిఎల్డిఓ ను ఆదేశిస్తూ.... సంబంధిత అర్జీలపై అధికారులు మనసుపెట్టి తెలివితో విధులు నిర్వహించాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పనితీరు బాగాలేదని, అస్తవ్యస్తంగా ఉందని.... సమయపాలన పాటించకుండా వచ్చి వెళ్లడం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే తీరు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఎంపీడీవోలు, తాసీల్దార్లు, సంబంధిత హెచ్ఓడిలు నియంత్రణలోనికి తీసుకుంటూ సచివాలయ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలను పర్యవేక్షిస్తూ గ్రామాభివృద్ధిలో సచివాలయ సిబ్బంది భాగస్వాములు చేసేలా పనులు కల్పించాలన్నారు. ప్రతిరోజు సచివాలయ సిబ్బంది అటెండెన్స్ తనకు పంపాలన్నారు.అక్రమ బియ్యం రవాణా, క్రైమ్, ఆర్ఓఆర్, భూముల ఆక్రమణ తదితర అంశాలపై అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది అవినీతికి ఆస్కారం లేకుండా నిబద్ధతతో పనిచేయాలని ఆరోపణలు వస్తే ఉపేక్షించేది లేదని... సంబదించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ప్రతి కార్యాలయం నుండి అవుట్ ఫుట్ కాదు అత్యుత్తమ మెకానిజంతో కూడిన ఫలితాలు రావాలని ఆమె సూచించారు. ఈనెల 18 నుండి అక్టోబర్ 18వ తేదీ వరకు ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరిగి ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని రెవెన్యూ, బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని తాసిల్దార్లను సూచించారు. ఓటర్ల జాబితాలో తప్పు ఒప్పుల సవరణలను ఆపరేటర్లపై వదిలివేయకుండా ఏఈఆర్వోలు, ఈఆర్వోలు స్వయంగా పరిశీలించాలన్నారు. సమయం ఉందని ఆలస్యంగా చేయకుండా ఏ రోజు బూతు స్థాయి అధికారులు ఎన్ని చేశారన్న షెడ్యూల్ ప్రతిరోజు రావాలని డిఆర్ఓ ను ఆదేశించారు. ఈ అంశంపై ప్రతి సోమవారము తాను రివ్యూ చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 12,785 అన్ని రకాల క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సాధారణ బదిలీలకు సంబంధించి ప్రభుత్వం ఇటీవలే జీవో జారీ చేసిందని.... నిబంధనలను అనుసరించి చివరి తేదీ అర్ధరాత్రి వరకు వేచి ఉండకుండా సంబంధిత హెచ్వోడీలు బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అధికారులు సెలవులపై వెళితే మెసేజ్ పెట్టి వెళ్లడం కాకుండా స్వయంగా కలిసి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫైలు ఈ-ఆఫీస్ ద్వారానే రావాలని ఇదివరకే తెలిపి ఉన్నామన్నారు. అదేవిధంగా ఫైళ్ళ కనెక్టివిటీ, నిర్వహణ, డ్రాఫ్టింగ్ కూడా మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
మంగళవారం 20 -08- 2024



గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ కి రాఖీ కదుతున్న బ్రహ్మకుమారీలు



సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సీతక్క



సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కదుతున్న వరంగల్ ఎంపీ కడియం కావ్య


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కదుతున్న మంత్రి కొండా సురేఖా




తన సోదరులతో కలిసి,తన సోదరి యాదలక్ష్మితో రాఖీ కట్టించుకున్న చీఫ్ ఎడిటర్ బొల్లెపాక రాజేష్


మాజీ మంత్రి కేటీఆర్ కి రాఖీ కదుతున్న చిన్నారి


తన తండ్రికి రాఖీ కదుతున్న చిన్నారి


తన సోదరునికి రాఖీ కదుతున్న చెల్లెల్లు


తన సోదరునికి రాఖీ కట్టి,మిఠాయి తినిపిస్తున్న చిన్నారి




తన సోదరులకు రాఖీ కదుతున్న చిన్నారి


తన సోదరునికి రాఖీ కదుతున్న యువతీ

# కార్యాలయ దస్త్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## - దస్త్రాలు ధగ్ధం, మాయం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు- ఉద్యోగుల బదిలీలలో ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించండి - గ్రీవెన్స్ రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోండి..

### - జిల్లా కలెక్టర్ డా. జి. సృజన



ఎన్టీఆర్ జిల్లా,తెలంగాణ ముచ్చట్లు : ప్రభుత్వ కార్యాలయాలలో దస్త్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దస్త్రాలను ధగ్ధం చేసిన పాడుచేసిన సంబంధిత అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఉద్యోగుల బదిలీలలో ప్రభుత్వ నిబంధలనలు ఖచ్చితంగా పాటించాలని గ్రీవెన్స్ రీ ఓపెన్‌కు ఆస్కారం లేకుండా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. సృజన కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల మదనపల్లి, తిరుపతి, పోలవరం తదితర ప్రభుత్వ కార్యాలయాలలో దస్త్రాల ధగ్ధం సంఘటనలు దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు మరింత అప్రమత్తతో కార్యాలయ పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యాలయానికి సంబంధించిన దస్త్రాలు ధగ్ధం చేయడం చించడం, కనుమరుగు చేయడం వంటి సంఘటనలు జరిగినట్లు తన దృష్టికి వస్తే సంబంధిత శాఖల అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి కార్యాలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రాత్రి గస్తీకి వాచ్ మెన్ ను నియమించుకోవాలన్నారు. కార్యాలయాలలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ సరఫరా పరికరాలపై ఆడిటింగ్ నిర్వహించి సంబంధిత అధికారుల నుండి ధ్రువీకరణ పత్రం పొందాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి గడువు ముగిసేవరకు నిరీక్షించకుండ సంబంధిత ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు సమర్పించి ఆమోదం పొందాలని బదిలీలకు జారీ చేసిన ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు సంబంధించి స్వీకరించిన 24 గంటలలోపు లాగిన్ లో ఓపెన్ చేసి సంబంధిత క్షేత్రస్థాయి సిబ్బంది నుండి అర్జీలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రీఓపెన్ కు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ విభాగాలలో న్యాయస్థానాల కేసులకు సంబంధించి కౌంటర్ దాఖలు చేసేందుకు అవసరమైన పూర్తి సమాచారంతో ముందస్తుగా దస్త్రాలను సమర్పించాలన్నారు. కార్యాలయాలలో కోర్ట్ కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసుకొని చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా దాఖలు చేసేందుకు వీలుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. త్వరలో జిల్లాలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం

- నెల్లూరు మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో అర్హులైన వారికి తోపుడుబండ్లు, కుట్టుమిషన్లు అందజేసిన మంత్రి డాక్టర్ నారాయణ, ఆయన కుమార్తె షరణి
- గతంలో 200 మందికి... నేడు తాజాగా మరో 23 మంది నిరుపేదలకు తోపుడు బండ్లు పంపిణీ
- 40 మందికిపైగా అర్హులైన వారికి కుట్టుమిషన్లు అందజేత
- నిరుపేదల కళ్లల్లో సంతోషం చూడడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యం
- నిరుపేదల కష్టాలు మంత్రి నారాయణకు తెలుసు
- ఎన్నికల సమయంలో చెప్పిన హామీలన్నీ నెరవేరుస్తాం
- నారాయణ ట్రస్ట్ ద్వారా అర్హులైన వారికి అందరికీ సాయం అందజేత
- మంత్రి నారాయణ, షరణీలకు ధన్యవాదాలు తెలియజేసిన నిరుపేదలు









నెల్లూరుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు : నిరుపేదల జీవనోపాదులు మెరుగుపరచడమే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందని... దానికి తగ్గట్లు నెల్లూరులోని నిరుపేదలకు తమ ట్రస్ట్ ద్వారా ఇచ్చిన మాట ప్రకారం వీలైనంత సహాయం అందజేస్తున్నా మని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి తెలియజేశారు. నెల్లూరు గోమతి నగర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో కలిసి ఆమె... 23 మందికి తోపుడు బండ్లు, 40 మందికి కుట్టుమిషన్లను అందజేశారు. అక్కడికి వచ్చిన నిరుపేదలైన వారందరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ... వచ్చిన అవకాశాన్ని సద్వినియోగంచేసుకొని జీవనోపాదులు మెరుగు పరుచుకోవాలని సూచనలనిపిస్తూ... ఎంపిక చేసినవారికి తోపుడు బండ్లు, కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. తమను గుర్తించి తమ విజ్ఞప్తి మేరకు అడిగిన వెంటనే సాయం అందజేసిన మంత్రి డాక్టర్ నారాయణకు, ఆయన కుమార్తె షరణీకి... నిరుపేదలైన వారందరూ ఆయా వస్తువులను తీసుకుంటూ కృతజ్ఞతాపూర్వకంగా చేతులెత్తి నమస్కారం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ కుమార్తె షరణి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని ఆయా డివిజన్ల పరిధిలో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి పలువురు తమ సమస్యలను తెలియచేసి ఆర్థిక సహాయం కోరారన్నారు. తమ బతుకుదెరువు మెరుగుదల కోసం సాయం చేయాలని విన్నవించారని చెప్పారు. నిరుపేదలందరి విజ్ఞప్తి మేరకు తమ కుటుంబ సభ్యులంతా కలిసి నారాయణ ట్రస్ట్ ఏర్పాటు చేసి కొంత నిధులు సమకూర్చి... ఆ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు ఆర్థిక సహాయం మరియు జీవనోపాదుల మెరుగుదలకు తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గతంలో 200 మందికి తోపుడు బండ్లు అందజేయగా... ప్రస్తుతం తాజాగా మరో 23 మందికి తోపుడు బండ్లు అందజేయడంతో పాటు అర్హులైన 40 మందికి కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వీటి ద్వారా ప్రతిరోజు వారి పని చేసుకుంటూ కొంతమేర వారి కుటుంబాలకు ఆధారంగా ఉంటుందన్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తన తండ్రి నారాయణకు వారి కష్టాలు తెలుసన్నారు. అందుకే ఇచ్చిన మాటకు కట్టుబడి చెప్పిన పనులన్నీ చేస్తున్నామని భరోసా ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అటు రాష్ట్ర అభివృద్ధితో పాటు ఇటు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రధానంగా పనిచేస్తుందన్నారు. ఈ క్రమంలో మంత్రి నారాయణ నెల్లూరు నగరాన్ని మెట్రో సిటీగా మార్చేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే పలు హామీలను నెరవేర్చారని కొనియాడారు అందులో భాగంగా వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్ పెంపుదల, అన్న క్యాంటీన్ల పున ప్రారంభం తదితర అంశాలన్నీ నిరుపేదలకు కలిసివచ్చే మహాద్భుతమైన పథకాలని తెలిపారు. ఇదే విధంగా టిడిపి ప్రభుత్వ పరిపాలన పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతుందని షరణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు.. టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 23 నుండి అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభల నిర్వహణ పగడ్బందీ గా చేపట్టాలి : డిప్యూటీ సి ఎం




చిత్తూరు, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 23 నుండి అన్ని గ్రామ పంచాయతీ లలో గ్రామసభల నిర్వహణ పగడ్బందీ గా చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 26 జిల్లాల జడ్పీ సీఈఓలు,డి. పి.ఓ.లు, డ్వామా పీడీలు,మండలా ల్లో ఎంపీడీఓలు, ఈవో పిఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఏపీఓలు లతోఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభ నిర్వహణ, అందుకు సంబంధించిన విధి విధానాలపై దిశానిర్దేశం చేశారు ఉపముఖ్యమంత్రి.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభల నిర్వహణ చేపట్టాలని ,ఉపాధి హామీ పథకం పథకం పరిధిలో 46 రకాలైన పనులు చేపట్టవచ్చునని, జాబ్ కార్డు కలిగిన వారికి వందరోజుల పని దినాలు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ పథకం ద్వారా రూ. వేల కోట్లు నిధులు వెచ్చిస్తున్నామని, ప్రతి రూపాయి ని బాధ్యతతో వ్యయం చేయాలని,ఉపాధి హామీ పథకం లక్ష్యం అందు కోవాలనన్నారు.జిల్లా స్థాయి అధికారుల నుంచి, మండల, గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు ఈ పథకం పనులు అమలులో బాధ్యత తీసుకోవాలని,సోషల్ ఆడిట్ విభాగం పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర సచివాలయం నుంచి పి.ఆర్. ఆర్.డి. ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఉన్నతాధికారులు పాల్గొన గాచిత్తూరు జిల్లా సచివాలయం నుండి డ్వామా పీడీ ఎన్. రాజశేఖర్, జడ్పీ సీఈఓ గ్లోరియా, డిపిఓలక్ష్మి,పిఆర్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డిపిఆర్సి కోఆర్డినేటర్ షణ్ముగం మండలాల నుండి ఎంపీడీఓ లు, ఈఓపీఆర్డీలు,డ్వామా,పి ఆర్ శాఖలకుచెందినసంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీదారుల ఫిర్యాదుల స్వీకరణ



చిత్తూరు, తెలంగాణ ముచ్చట్లు : చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీ దారుల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ ఏ ఎస్. చిత్తూరు కలెక్టరేట్ లో నూతన సమావేశపు మందిరం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను నిర్వహిస్తున్న జిల్లా యంత్రాంగం. అర్జీదారుల సమస్యలను ఆలకిస్తూ... సంబంధిత జిల్లా అధికారులకు అర్జీల పరిష్కారం నిమిత్తం తగు సూచనలు జారీ చేస్తూ.. రెవిన్యూ సమస్యలపై సంబంధిత తహసిల్దార్ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మరియు ఫోన్ ద్వారా మాట్లాడుతూ....అర్జీ దారుల సమస్య లపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. జిల్లా కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ,డిఆర్ఓ బి.పుల్లయ్య,డ్వామా పిడి ఎన్.రాజశేఖర్ లు ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నారాయణ సార్.. మీరే.. మారక్ష..!!

- మంత్రి నారాయణకు రాఖీలు కట్టిన పొదుపు మహిళలు



నెల్లూరుబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు : రాఖీ పౌర్ణమి సందర్భంగా నెల్లూరు నగరంలోని పొదుపు మహిళలు మంత్రి నారాయణకు క్యాంపు కార్యాలయంలో రాఖీలు కట్టారు. పెద్ద ఎత్తున పొందుపు మహిళలు అక్కడకు చేరుకుని.. నారాయణ సార్.. మీరే మాకు రక్ష అంటూ.. వారు మంత్రికి రాఖీలు కట్టారు. నారాయణ సైతం సంతోషంగా రాఖీలు కట్టించుకుని.. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం వారిని ఆశీర్వదించారు.

## వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు


- కెమేరా చేతపట్టి స్వయంగా ఫోటో జర్నలిస్టులను ఫోటోలు తీసిన సీఎం

అమరావతి,తెలంగాణ ముచ్చట్లు : వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న ఫోటో జర్నలిస్టులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా సిఎం వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి చేతిలో కెమేరాను తీసుకుని స్వయంగా సిఎం ఫోటోలు క్లిక్ మనిపించారు. మీడియాలో ఫోటోగ్రఫీ విభాగంలో విధులు చాలా కష్టతరమని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి ఈ రంగంలో ప్రతిభ చూపుతున్న వారిని అభినందించారు. నాణ్యమైన సేవలతో ఫోటోగ్రఫీ రంగం బాగుండాలని సిఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఇంగ్లీష్ పత్రికల్లో పనిచేస్తున్న సీనియర్ ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



# రష్మిక... భలే చిక్కుల్లో పడిందే!




నేషనల్ క్రష్ పెద్ద చిక్కుల్లో పడింది. ఆమె నటిస్తున్న సినిమాలు రెండు ఒకే రోజు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఆ రెండు సినిమాల ప్రమోషన్ కార్యక్రమాలు మొదలుకుని పలు విషయాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఒకప్పుడు హీరోయిన్స్ సినిమాలు ఒకే రోజు రెండు మూడు రావడం జరిగింది. కానీ ఇప్పుడు హీరోలు ఎలాగైతే చాలా తక్కువ సినిమాలు చేస్తున్నారో అలాగే హీరోయిన్స్ కూడా అప్పుడప్పుడు సినిమాలు చేస్తూ ఉన్నారు. వరుసగా సినిమాలు చేయక పోవడం వల్ల ఏడాదికి రెండు మూడు సినిమాలు మాత్రమే వస్తున్నాయి. రష్మిక మాత్రం ఇతర హీరోయిన్స్ తో పోల్చితే చాలా స్పీడ్ గా సినిమాలు చేస్తోంది. గత ఏడాది బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్స్ దక్కించుకున్న విషయం తెల్సిందే. ఇప్పుడు రష్మిక మందన్న పుష్ప 2 తో పాటు పలు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ముఖ్యంగా ఈమె చేస్తున్న రెండు లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు హిందీ సినిమా ఛావా కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. పుష్ప 2 సినిమా ఇప్పటికే విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా షూటింగ్ ఆలస్యం అవ్వడంతో విడుదల వాయిదా వేశారు. పుష్ప 2 సినిమాను డిసెంబర్ లో విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. అల్లు అర్జున్ అభిమానులతో పాటు రష్మిక ఫ్యాన్స్ పుష్ప 2 సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డిసెంబర్ 6న పుష్ప 2 ను విడుదల చేయబోతున్నారు. అదే రోజు బాలీవుడ్ మూవీ ఛావా కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు ప్రకటన వచ్చింది. ఒకే రోజు రష్మిక మందన్న నటించిన పుష్ప 2 మరియు ఛావా ప్రేక్షకుల ముందుకు రాబోతుండటం అరుదైన విషయంగా ఆమె ఫ్యాన్స్ మాట్లాడుకుంటున్నారు. బాలీవుడ్ స్టార్ విక్కీ కౌశల్ హీరోగా నటించిన ఛావా సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. యానిమల్ సినిమా తర్వాత రష్మిక నటించిన హిందీ సినిమా ఇదే అవ్వడం తో అక్కడ మంచి అంచనాలు ఉన్నాయి. పైగా విక్కీ కౌశల్ ఈ మధ్య కాలంలో మినిమం గ్యారెంటీ హీరోగా వరుస సినిమాలు చేస్తున్నాడు. దాంతో ఛావ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. అయితే రెండు సినిమాలు ఒకేసారి విడుదల అవ్వడం అనేది రష్మిక కి కాస్త ప్రమోషన్ విషయంలో ఇబ్బందులు కలిగించే అవకాశాలు ఉన్నాయి, రెండు హిట్ అయితే రష్మిక ఫ్యాన్స్ కి డబుల్ ధమాకా ఖాయం.

# సుప్రీత.. ఆ నవ్వు చాలు పాప!




ఏ సినిమా ఇండస్ట్రీ అయినా.. మూవీ సెలబ్రిటీల పిల్లలు కచ్చితంగా పాపులర్ అవుతారు. స్పెషల్ ఫ్యాన్ బేస్ కూడా దక్కించుకుంటారు. కానీ కొందరు మాత్రం సెన్సేషనల్ కిడ్స్ గా మారుతుంటారు. అలాంటి వారిలో ముందు వరుసలో ఉంటుంది సీనియర్ నటి సురేఖ వాణి కూతురు సుప్రీత నాయుడు. టీనేజ్ లోనే మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న బ్యూటీ.. త్వరలోనే హీరోయిన్ గా సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయనుంది. అందుకు బాగానే కష్టపడుతుందని తెలుస్తోంది. అయితే సోషల్ మీడియాతో చిన్న వయసులోనే విపరీతమైన క్రేజ్ దక్కించుకుంది సుప్రీత. స్పెషల్ సాంగ్స్ లో అలరించింది. అలా తనకంటూ ఓ ఫ్యాన్ బేస్ ను క్రియేట్ చేసుకుంది. ఆ తర్వాత నెట్టింట ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటూ.. తన ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. ఎప్పటికప్పుడు తన ఇన్ స్టాగ్రామ్ లో కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తుంటోంది. తరచూ వెకేషన్స్ కు వెళ్లే అమ్మడు.. అక్కడి విశేషాలు షేర్ చేసుకుంటూ ఉంటోంది. తల్లితో కలిసి డిన్నర్స్ కు వెళ్తూ అందాలు ఆరబోస్తుంటోంది. పిక్స్, వీడియోస్ పోస్ట్ చేయడమే కాకుండా.. ఇన్ స్టాలో తన ఫ్యాన్స్ తో లైవ్ చాట్స్ కూడా చేస్తుంటోంది. ఆ సమయంలో క్రేజీ క్వశ్చన్స్ కు ఆన్సర్స్ ఇస్తూ వైరల్ అవుతుంటోంది. అలా.. డైలీ తన ఫ్యాన్స్ ను పలకరిస్తూనే ఉంటోంది. తన డెబ్యూ మూవీ షూటింగ్ అప్డేట్స్ కూడా ఇస్తుంటోంది. అదే సమయంలో మరిన్ని అవకాశాలు అందుకునేందుకు స్పెషల్ పిక్స్ ను షేర్ చేస్తుంటోంది. తాజాగా అదిరిపోయే టైట్ ఫిట్ గ్రీన్ కలర్ మోడ్రన్ డ్రెస్ లో హొయలు ఒలికించింది సుప్రీత. హెయిర్ లీవ్ చేసుకుని సింపుల్ గా రెడీ అయిన సుప్రీత.. తన నవ్వుతోనే మాయ చేస్తోంది. రకరకాల పోజులతో కుర్రాళ్లను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఆమె పిక్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి. ట్రెడిషనల్ అయినా.. మోడ్రన్ అయినా.. సుప్రీత అదుర్స్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అందానికి ఇమేజ్ లా ఉంటుందని పొగుడుతున్నారు.

# అందమైన హీరోయిన్ కు గురువుగా గ్రీకువీరుడా?



అలియా భట్, శార్వరీ వాఘ్ ప్రధాన పాత్రల్లో యశ్ రాజ్ ఫిలింస్ తొలి లేడీ ఓరియేంటెడ్ స్పై చిత్రాన్ని 'ఆల్ఫా' టైటిల్ తో తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి శివ్ రావెల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే మొదటి షెడ్యూల్ కూడా పూర్తయింది. త్వరలో కశ్మీర్ లో రెండవ షెడ్యూల్ మొదలువుతుంది. ఇందులో కీలకమైన యాక్షన్ సన్నివేశాలు తెరకెక్కించనన్నారు. ఇందులో అలియాభట్, శార్వరీ వాఘ్ సహా కీలక నటులంతా పాల్గొంటారు. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఆల్ఫాలో అలియాభట్ కి గురువు పాత్రలో బాలీవుడ్ గ్రీకు వీరుడు హృతిక్ రోషన్ నటిస్తున్నారుట. గురువు పాత్రకు ఓస్టార్ హీరో అయితే బాగుంటుందని దర్శకుడు శివ్ రావెల్ భావించి హృతిక్ ని ఒప్పించినట్లు సమాచారం. యశ్ రాజ్ ఫిలింస్ తో హృతిక్ కి ఉన్న అనుబంధం కారణంగా మరో ఆలోచన లేకుండా చేస్తానని ప్రామిస్ చేసారుట. యాక్షన్ సినిమాలకు హృతిక్ పెట్టింది పేరు. వాటిలో తానో బ్రాండ్ అని ఎప్పుడో ప్రూవ్ చేసాడు. అయితే స్పై జానర్ సినిమాలు చాలా తక్కువగానే చేసాడు. ఆల్ఫాతో ఆ కోరిక కొంతవరకూ తీరుతుందని చెప్పొ చ్చు. అయితే అలియాభట్ లాంటి అందమైన హీరోయిన్ సరసన హృతిక్ ని హీరోగా ఊహించుకోగలం కానీ, ఇలా గురువు పాత్రలో కాదంటూ నెటి జనులు అభిప్రాయపడుతున్నారు. కానీ అందుకు సమయం ఉంది. సరైన కథ కుదిరితే అందుకు ఆ కోరిక తీరుతుంది. హృతిక్ పాత్రకి సింబాలిక్ గా గతంలోనే అలియాభట్ చిన్న హింట్ ఇచ్చింది. టైటిల్ గురించి రివీల్ చేస్తూ %-% గ్రీకు భాషలో మొదటి అక్షరం మానినాదం అల్ఫా. ఇది అత్యంత వేగమైనది, శక్తివంతమైనది. ప్రతీ దేశం ఒక అరణ్యం లాంటిదే. దాన్ని పాలించడానికే వస్తోంది ఆల్ఫాగాళ్స్%-% అని తెలిపింది.

# అప్పటికింకా 16 వయసు.. స్టార్ హీరోకి నో చెప్పింది!



హారర్ కామెడీ 'స్త్రీ 2' విజయం సాధించడంతో శ్రద్ధా కపూర్ ఫుల్ జోష్‌లో కనిపిస్తోంది. శ్రద్ధా తదుపరి క్రిష్ 4 లాంటి క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ లో నటించనుందని కథనాలొస్తున్నాయి. 2010లో 'తీన్ పట్టి'తో తెరంగేట్రం చేసి, ఆషికి 2తో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రద్ధా కెరీర్ అటుపై వెను దిరిగి చూసుకున్నదే లేదు. ప్రభాస్ సరసన సాహో లాంటి భారీ పాన్ ఇండియన్ చిత్రంలో నటించింది. ఇటీవలే విడుదలైన స్త్రీ2తో గ్రాండ్ సక్సెస్ అందుకుంది. ఈ సినిమా రూ. 100 కోట్లకు పైగా వసూలు చేసిన హారర్-కామెడీ చిత్రంగా రికార్డుల్లో నిలిచింది. బ్లాక్ బస్టర్ స్త్రీ చిత్రానికి ఇది సీక్వెల్. స్త్రీ 2 విజయోత్సవం సందర్భంగా ఇంటర్వ్యూలో శ్రద్ధా చెప్పిన ఓ సంగతి అందరినీ ఆశ్చర్యపరిచింది. శ్రద్ధాకు తొలి అవకాశమే సూపర్‌స్టార్ సల్మాన్ సరసన వెతుక్కుంటూ వచ్చింది. కానీ దానిని సున్నితంగా తిరస్కరించిందట. శ్రద్ధా అధికారికంగా 2010లో తీన్ పట్టితో ఆరంగేట్రం చేయగా, తనకు మొదట సినిమా ఆఫర్ వచ్చింది సల్మాన్ నుంచి. సల్మాన్ ఖాన్ సరసన కేవలం 16 ఏళ్ల యువతిగా ఉన్న తనకు అవకాశం వచ్చింది. 2005 లో విడుదలైన 'లక్కీ: నో టైమ్ ఫర్ లవ్' కోసం శ్రద్ధాను సంప్రదించినట్లు వెల్లడించింది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com